## నారాయణ ఒలంపియాడ్ పాఠశాలలను సీజ్ చేసిన డిప్యూటీ డీఈఓ

అనంతపురం న్యూటౌన్, మే 18 ప్రభాతవార్త

అనంతపురం జిల్లా వ్యాప్తంగా మ ఉందస్తుగా అడ్మిషన్లు చేస్తూ, అక్రమంగా ఫీజులు వసూలు చేస్తూ, ఎటువంటి వసతులు లేకుండా తరగతులు నిర్వహించే పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని, నగరంలోని బస్టాండ్ దగ్గర ఉన్న నారాయణ ఒలంపియాడ్ పాఠశాలలో ముందస్తు అడ్మిషన్లు, ముందస్తు తరగతులు నిర్వహిస్తుంటే ఏఐఎస్ఎఫ్‌గా అడ్డుకుని డీఈఓ, డిప్యూటీ డీఈఓ దృష్టికి తీసుకుని వెళ్లినందున తక్షణమే డిప్యూటీ డీఈఓ నారాయణ పాఠశాల దగ్గరకు చేరుకుని ప్రభుత్వ నిబంధనలను పాటించని నారాయణ పాఠశాలను వెంటనే సీజ్ చేయడం జరిగింది. ముందస్తు అక్రమ అడ్మిషన్లు పత్రాలు, నారాయణ లేబుల్‌తో కూడుకున్నటువంటిపాఠ్యపుస్తకాలు అన్ని కూడా డీఈఓ కార్యాలయంకు తరలించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శిలు ఇ.కుళ్లాయిస్వామి, జి.చిరంజీవి మాట్లాడుతూ.. జిల్లా వ్యాప్తంగా నారాయణ శ్రీ చైతన్య భాష్యం పాఠశాలల్లో రాష్ట్ర విద్యాశాఖ అనుమతి తెచ్చుకుని, సీబిఎస్ఈ సిలబస్ పేరుతో ముందస్తుగా అడ్మిషన్లు చేస్తూ లక్షలు ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థుల తల్లిదండ్రుల రక్తంను జలగలాగా తాగుతూన్నరన్నారు. ఇప్పటికైనా కార్పోరేట్ విద్యా సంస్థలకు స్వస్తి చెప్పి ప్రభుత్వ విద్యను పరిరక్షించే విధంగా విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ ఎఫ్ నగర కార్యదర్శి రమణయ్య, నగర ఆర్గనైజింగ్ కార్య దర్శి ఉమా మహేష్, నగర సహాయ కార్యదర్శిలు ఆనంద్, వంశీ నాయకులు సమీర్, జగ దీష్, రారాజు, తదితర నాయ కులు పాల్గొన్నారు.



డివైఈఓతో మాట్లాడుతున్న నాయకులు

## అధిక ఫీజులు వసూలు చేస్తున్న శ్రీ చైతన్య విద్యా సంస్థలను సీజ్ చేయాలి

అనంతపురం న్యూటౌన్, మే 18 ప్రభాతవార్త

ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో కార్పోరేట్ విద్యా సంస్థల ఫీజుల దోపిడిని అరికట్టాలని శ్రీ చైతన్య జూనియర్ కళాశాల ఎదుట ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్దయర్శి ఓతూరు పరమేష్, ఏఐఎస్‌బి జిల్లా కార్యదర్శి పృథ్వి, బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ విద్యార్థి సమైక్య రాష్ట్ర కార్యదర్శి సురేష్ మాట్లాడుతూ.. కరువుకు నిలయం అయినటువంటి అనంతపురం జిల్లాలో విద్యా వ్యాపారంగా మారు స్తున్న కార్పోరేట్,ప్రైవేట్ విద్యా సంస్థలను ప్రధానంగా నారాయణ, చైతన్య విద్యా సంవత్సరం ఆరంభం కాకముందే అడ్మిషన్ల ప్రారంభించారన్నారు. ఈ విషయం తెలిసిన విద్యాశాఖ అధికారులు సూచించినట్టుగా వ్యవహరి స్తున్నారన్నారు. విద్యా సంస్థల్లో విక్రయిస్తున్న విషయం తెలిసినా, తెలి యజేసినా అధికారులకు విద్యాశాఖ అధికారులు స్పందించడం లేదన్నారు. విద్యా సంస్థలు చేస్తున్న విద్య మాఫియాను అరికట్టాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో మరిన్ని పోరాటాలకు శ్రీకారం చుడ దామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు శివా, రాజేష్, చంద్ర, ముస్తఫా, ఏఐఎస్‌బి నాయకులు నాగార్జునరెడ్డి, మారుతి, ధనుష్, బిసి, ఎస్సీ, ఎస్టీ మైనార్టీ విద్యార్థి సంఘం అభి, హేమంత్ తదితర నాయకులు పాల్గొన్నారు.




నిరసన తెలియజేస్తున్న విద్యార్థి సంఘాల నాయకులు

## కబ్జాదారుల నుంచి మా భూమిని కాపాడండి
### స్పందనలో ఫిర్యాదు చేసినా జరగని న్యాయం - వైసిపి మహిళా నాయకురాలు షేక్ మునీరా

అనంతపురం రూరల్,మే 18 ప్రభాతవార్త:

అనంత రూరల్ మండలం కురుకుంట గ్రామ పొలం సర్వే నెంబర్ 314/2లో 3 ఎకరాల 50 సెంట్లు గల మా భూమిని కొంతమంది కబ్జాదారులు లాక్కోవాలని విశ్వప్రయత్నాలు చేస్తున్నారిన వారి నుంచి మా భూమిని కాపాడాలని వైసిపి మహిళా నాయకురాలు షేక్ మునీరా పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆమె విలేఖర్లతో మాట్లాడుతూ ఎం.అమీర్ సాబ్‌కు 1981లో పంట సాగు చేసుకునేందుకు ప్రభుత్వం 3ఎకరాల 50 సెంట్లు కేటాయిం చిందని 1998లో అమార్ సాబ్ మరణించడంతో ఆయన కుమారుడైన ఎం.మహోమ్మద్‌కు ఆ భూమిని ఆన్‌లైన్ చేసి పాసుపుస్తకాలు అందించారని అప్పటి నుంచి ఇప్పటి వరకు ఆ భూమి ఆన్‌లైన్‌లో ఎం.మహోమ్మద్ పేరు మీదనే ఉందని అయితే కోర్టులో ఉన్నందున 2017లో డిస్టిబ్యూట్‌లో పెట్టార న్నారు. ఆ భూమిపై కొంతమంది కబ్జాదారుల కన్నుపడడంతో ఎలాగైన ఆ భూమిని కొట్టేయ్యాలని ఆలోచనతో భూ యజమానులను గత కొంత కాలంగా కబ్జాదారులు,రియల్‌ఎస్టేట్ వారు హయభ్రాంతులకు గురి చేస్తున్నా రన్నారు. వీరు అందరు ఎమ్మెల్యే పేరు చెప్పితమను బెదిరించేందుకు ప్రయత్నా స్తున్నారని ఇంటీలో మగవారు లేని సమయంలో వచ్చి మీమ్మలను చంపు తామని బెదిరించడం జరుగుతుందన్నారు. కబ్జాదారుల పైన ఎస్పీకి స్పందనలో ఫిర్యాదు చేస్తే రూరల్ సిఐకి అప్పగించడంతో ఆయన వారిని పిలిపించి మా వద్ద భూమికి సంబందించిన ఆధారాలు ఉంటే తీసుకు రండి అని తెలపగా వారి వద్ద ఎటువంటి ఆధారాలు లేనందున పోలీసులు వారినిఇ మందలిం చడం జరిగిందన్నారు. కబ్జాదారుల నుంచి మా భూమిని మాకు దక్కే విధంగా న్యాయం చేసి వారి నుంచి మాకు రక్షణ కలిపించాలని ఉన్న తాధికా రులను కోరారు.ఈ కార్యక్రమంలో బాధితులు సభిహబి, మొహమ్మద్ అబ్బాస్,మొహమ్మద్ శైప్,బాబా ఫకృద్దీన్,షకీరా తదితరులు పాల్గొన్నారు.



నిరసన తెలుపుతున్న భూ యజమానులు.

## తెలుగుదేశం పార్టీ విజయానికి కృషి చేయండి
### మాజీ మంత్రి పరిటాల సునీత, వైకాపా నుంచి పలు కుటుంబాలు టిడిపిలో చేరిక

అనంతపురం రూరల్,మే 18 ప్రభాతవార్త:

రాప్తాడు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ బలోపేతం చేసి పార్టీ విజయానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మాజీ మంత్రి పరిటాల సునీత తెలియ జేశారు. అనంత రూరల్ మండలం పాపంపేట గ్రామానికి చెందిన మాజీ ఎంపిటిసిలు గోవింద్, లీలా వతి, శ్రీరాములతో పాటు పలు వైకాపా కుటుం బాలు మాజీ మంత్రి పరిటాల సునీత ఆధ్వర్యంలో టిడిపిలో చేశారు. వైకాపా నుంచి టిడిపిలో చేరిన వారికి పరిటాల సునీత టిడిపి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా పార్టీలోకి చేరిన వారు మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వంలో జరుగుతున్న ప్రజా వ్యతిరేక విధానాలు, స్థానిక నాయకులు చేస్తున్న పనులు నచ్చకనే టిడిపిలో చేరడం జరిగిందన్నారు.పరిటాల సునీత ఆధ్వర్యంలోనే మా ప్రాంతం అభివృద్ధి సాధ్యమని వారు తెలిపారు. సందర్భంగా పరిటాల సునీత మాట్లాడుతూ అనంత రూరల్ మండలంలో తెలుగుదేశం పార్టీ బలోపేతం కోసం ప్రతి నాయకుడు, కార్యకర్త, యువత నుసమన్వ యం చేసుకుని ఒకసైనికుడిలాపనిచేస్తు అధికారపార్టీ అరాచకాలపై పోరాటం చేసిరూరల్ మండలంలోని ప్రతి కార్యకర్తతకు అండగా ఉండాలన్నారు. కార్యక్ర మం లోరూరల్ మండలకన్వీనర్‌జింకాసూర్యనారాయణ,మాజీ జెడ్పీటిసివేణు గోపాల్, మాజీకన్వీనర్‌జయకృష్ణా,లక్ష్మినారాయణ, రామాంజి నేయులు, రాగేమురళి మోహన్, పేరంహరి,నాగభూషణం, నారాయణస్వామి, దస్తగిరి,షేఫి, వెంకటేష్,బాబుప్రసాద్ స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.



పార్టీలోకి చేరిన వారితో మాజీ మంత్రి పరిటాల సునీత,నాయకులు



మాజీ మంత్రి పరిటాల సునీతను సన్మానిస్తున్న లీలావతి శ్రీరాములు

## హెచ్ఐవి వ్యాధి నియంత్రణపై ప్రజల్లో విస్తృతంగా అవగాహన కల్పించాలి

అనంతపురం న్యూటౌన్, మే 18 ప్రభాతవార్త

రెడ్ క్రాస్ చైర్మన్ కాపు భారతి, ప్రపంచ హెచ్ఐవి వ్యాధి నియంత్రణ టీకా దినోత్సవం సందర్భంగా నెహ్రూ యువ కేంద్ర అనుబంధ సంస్థలైన ప్రగ తి పదం యూత్ అసోషియేషన్ ఎస్సార్‌ఎడ్యుకేషనల్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రెడ్ క్రాస్ చైర్మన్ కాపు భారతి పాల్గొని గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. హెచ్ఐవి వ్యాధి రాకుండా అనేక నియంత్రణ చర్యలపై అవగాహన సదస్సులు, అవగాహన కార్యక్రమాలు ప్రజల్లోకి స్వచ్ఛంద సంస్థలు, ప్రభుత్వాలు తీసుకెళ్లడం హర్షనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రగతి పదం సంస్థ అధ్యక్షులు జయ మారుతి, ఎస్సార్ ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షురాలు దివ్య, రాష్ట్రపతి అవార్డు గ్రహీత జీవన్ కుమార్, ఆర్ట్స్ కళశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ విష్ణు ప్రియ, ఎన్ఎస్ఎస్ వాలెంటీర్లు నందిత, జోష్ణ, ఆజాం, ప్రదీప్, మహేష్, తుకారం తదితరులు పాల్గొన్నారు.



అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

## విత్తన వేరుశెనగకు పేరు నమోదు చేసుకోండి
### మండల వ్యవసాయశాఖ అధికారి వెంకటేశ్వరప్రసాద్

అనంతపురం రూరల్, వే ౹18 ప్రభాతవార్త:

ఖరీఫ్ సీజన్‌కు సంబందించి ప్రభుత్వం అందజేసే సబ్సీడీ వేరుశెనగ విత్తన కాయల కోసం రూరల్ మండలంలోని రైతులంత రైతు భరోసా కేంద్రాల్లో తమ పేర్లను నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయశాఖ అధికారి వెంకటేశ్వరప్రసాద్ తెలియజేశారు. ఈ పేర్ల నమోదు కోసం రైతులు తీసుకపోవలసిన ఆదారాలు పట్టాదారు పాసు పుస్తకం,ఆధార్ కార్డు,సెల్ నెంబర్‌తో వేలి ముద్ర వేసి పేర్లు నమోదు చేసుకోవాలని ఆయన సూచించారు.



ఏఓ వెంకటేశ్వర ప్రసాద్

## చేదురి రాజయ్య మృతి ప్రభుత్వ హత్య
### - అనంతపురం పార్లమెంట్ బిసి సెల్ అధ్యక్షుడు ఆవుల కృష్ణయ్య

గార్లదిన్నె, మే 18 ప్రభాతవార్త

పెద్దదోర్నాల మండలం చిన్న గుడిపాడుకు చెందిన చేదురి రాజయ్య గత నెల 21న ప్రకాశం జిల్లా ఎర్రగొండపాలెంలో తేదేపా అధినేత చంద్రబాబు పర్యటనలో మంత్రి ఆదిమూలపు సురేష్ అనుచరులు వైకాపా కార్యకర్తలు చేసిన రాళ్లదాడిలో గాయపడిన 26 రోజులపాటు మృత్యువుతో పోరాడి మృతి చెందడం జరిగిందని ఈ మృతి ప్రభుత్వ హత్యగా తెలుగుదేశం పార్టీ బిసి సెల్ జిల్లా అధ్యక్షు లు ఆవుల కృష్ణయ్య ఆరోపించారు. శుక్రవారం స్థానిక తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యాలయంలో పాత్రికేయుల సమావేశ్యాన్ని జిల్లా ప్రధాన కార్యదర్శి పోతుల లక్ష్మనరసింహులు, నగర అధ్యక్షులు సిమెంట్ పోలన్న, తెలుగు మహిళ నగర ఉపాధ్యక్షురాలు వెంకటలోక్ష్మి, నగర కార్యదర్శి వరాలమ్మలతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా అనంతపునరం బిసి సెల్ పార్లమెంట్ అధ్యక్షులు ఆవుల కృష్ణయ్య మాట్లాడుతూ.. చెదురి రామయ్య కుటుంబానికి ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు. వారి ఆత్మకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. వైకాపా పాలనలో ప్రతిపక్షాల నాయకులను ఇలా గాయపరిచి హత్య చేయడం తగదని, భవిష్యత్తులో తీవ్ర పరిణామాలు ఎదుర్కో తప్పదని అనంతపురం బిసి సెల్ పార్లమెంట్ అధ్యక్షులు ఆవుల కృష్ణయ్య హెచ్చరించారు.



అనంతపురం పార్లమెంట్ బిసి సెల్ అధ్యక్షుడు ఆవుల కృష్ణయ్య

## తాటిచెర్లలో షార్ట్ సర్క్యూట్‌తో అగ్నిప్రమాదం
### 50వేలు ఆర్థిక సాయం అందించిన వైకాపా నాయకులు

అనంతపురం రూరల్, మే18 ప్రభాతవార్త:

అనంత రూరల్ మండలం తాటిచెర్ల గ్రామంలో నివాసించే మహబూబ్ భాష ఇంటీలో షార్ట్ సర్క్యూట్ అయిన అగ్నిప్రమాదం జరిగి ఇంటీలోని బట్టలు,నిత్యవసర సరుకులు అన్ని కాలిపోవడం ఆ కుటుంబం కట్టుబట్టలతో రోడ్డున పడడంతో ఈ విషయం తెలుసు కున్న మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ నాగేశ్వరరెడ్డి,జెడ్పీటిసి చంద్రకు మార్,రాప్తాడు నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు నాగరాజు,స్థానిక ఎంపిటిసి నారాయణస్వామి, సోమలదొడ్డి ఎంపిటిసి లక్ష్మి విశ్వనాథ్‌లు పరామర్శించి ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి అందుబాటులో లేరని వచ్చిన తరువాత మీకు జరిగిన నష్టం గురించి తెలియజేసి ప్రభుత్వం నుంచి నష్ట పరిహారం అందే విధంగా కృషి చేస్తామని బాధితులకు భరోసా కల్పించారు. నష్టపోయి కుటుంబానికి తన వంతు సహాయంగా మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ నాగేశ్వరరెడ్డి రూ.50 వేలు ఆర్థిక సహాయం అందజేశారు.



బాధితులను పరామర్శిస్తున్న నాయకులు.

## రేపు కౌన్సిలింగ్

అనంతపురం న్యూటౌన్, మే 18 ప్రభాతవార్త

ఉమ్మడి అనంతపుంర జిల్లాలో హై స్కూల్ ప్లస్ జూనియర్ కాలేజ్‌లో పని చేయుటకు ఆసక్తి కనబరిచిన పాఠశాల సహాయకుల సీనియారిటీ జాబితాను డిఈఓ అనంతపురం బ్లాక్ స్పాట్‌లో ఉంచినట్లు ఉమ్మడి జిల్లా డీఈఓ ఎం. ఆసయిరామ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కావున ఆసక్తి క నబరిచిన పాఠశాల సహాయకులు ఎవరైతే పీజీలో 50 శాతం మార్కులు అర్హత కలిగి ఉండి, బిఇడిలో సంబంధిత సబ్జెక్టు కలిగి ఉన్న ఉపాధ్యా యులకు ఈ నెల 19న అనంతపురం డీఈఓ ఆఫీసులో కౌన్సిలింగ్ నిర్వహి స్తున్నామని, శాఖాధికారి వారి జాబితాలో పేర్లు ఉన్న వారు తమ విద్యార్హత పత్రములు, సర్వీస్ రిజి స్టర్‌తో సహా హాజరు కావాలన్నారు.

## టూరిస్ట్ బస్సు ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు మృతి బాధాకరం

అనంతపురం ఓల్డ్‌టౌన్, మే 18 ప్రభాతవార్త

అనంతపురం జిల్లా టూరిస్ట్ బస్సు అసోసియేషన్ అధ్యక్షులు వల్లంశెట్టి శ్రీనివాసులు అకాలమరణం బాధాకరమని అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి జి.నాగరాజు అన్నారు. అనారోగ్య కారణాలతో మృతి చెందిన శ్రీనివాసులు చిత్రపటానికి అసోసియేషన్ కార్యాలయంలో సభ్యులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ అసోసియేషన్ ఏర్పడినప్పటి నుండి శ్రీనివాసులు అసోసియేషన్ అభివృద్ధికి విశేష కృషి చేశారని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు ప్రభాకర్, రసూల్, భాస్కర్, సోమశేఖర్, రామచంద్రారెడ్డి, షబ్బీర్, తదితరులు పాల్గొన్నారు.



అధ్యక్షునికి నివాళులు అర్పిస్తున్న అసోసియేషన్ సభ్యులు

## ప్రభుత్వ పాఠశాలల్లోని 10వ తరగతి టాపర్లకు సీఎం జగన్ బొనాంజ
### - ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులను ప్రోత్సహించడమే ప్రధాన లక్ష్యం - ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు మెరిట్ సర్టిఫికెట్, నగదు ప్రోత్సాహం - రాష్ట్ర ప్రభుత్వ విద్యా సలహాదారులు ఆలూరు సాంబశివారెడ్డి



ఆలూరు సాంబశివారెడ్డి

శింగనమల, మే 18 ప్రభాతవార్త

ప్రభుత్వ పాఠశాలల్లో 10వ తరగతి టాపర్లకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బంపర్ బొనాంజ ఇవ్వనున్నారని రాష్ట్ర ప్రభుత్వ విద్యా సలహాదారులు ఆలూరు సాంబశివారెడ్డి పేర్కొన్నారు. గురువారం ఆయన పత్రికా ప్రకటన విడుదల చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం మరో బృహ త్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని, ప్రభుత్వ పాఠశాలల్లో తదుపరి బ్యాచ్ విద్యార్థులను ప్రోత్సహించడమే లక్ష్యంగా ప్రభుత్వం 10వ తరగతి పరీక్ష ఫలితాల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులను నియోజకవర్గం, జిల్లా, రాష్ట్రస్థాయిలో సత్కరించి వారికి మెరిట్ సర్టిఫికెట్‌తోపాటు నగదు ప్రోత్సాహం ఇవ్వను న్నట్లు ఆయన తెలిపారు. జగనంటేనే ఒక విప్లవం, విద్య, వైద్యానికి ఆయన ఇచ్చే ప్రా ధాన్యం అద్భుతమని, అధికారంలోకి విచ్చనప్పటి నుంచి ఈ వ్యవస్థలో విప్లవా త్మక మార్పులు తీసుకొచ్చారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్య మంత్రి పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించే దిశగా ప్రవేశ పెట్టిన నాడు నేడు వంటి కార్యక్రమాన్ని రాజకీయ విమర్శకులు సైతం అభినందించా రన్నారు. ఈ క్రమంలోనే సీఎం జగన్‌మోహన్‌రెడ్డి మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో 10 టాపర్లకు ప్రోత్సాహకాలు ఇవ్వాలని ఆదేశించారు. రాష్ట్ర, జిల్లా స్థాయి టాపర్లకే కాకుండా నియోజకవర్గ వారీగా టాపర్లకు ప్రోత్సా హకాలు అందించాలని ప్రభుత్వం తాజాగా నిర్ణయించింది. నియోజ కవర్గ వ్యాప్తంగా 1, 2, 3 స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు వరుసగా 15వేలు, 10వేలు, 5వేల చొప్పున నగదు ప్రోత్సాహం ఇవ్వనున్నట్లు తెలిపారు. మే 23న ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను సన్మానించి వారికి పథకం, మెరిట్ సర్టిఫికెట్, జ్ఞాపికను అం దజేస్తారు. అంతేకాకుండా ప్రతిభ కనబర్చిన విద్యార్థుల తల్లిదండ్రులను, ఉపాధ్యాయులను కూడా సత్కరిస్తారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పిల్లలను మరింత బాగా ప్రోత్సహించే దిశగా ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని, ఈ తరహా విధానాలు పిల్లల్లో కొత్త జోష్ తీసుకొస్తారని, వారి లో ఆరోగ్య కరమైన పోటీ తత్వం పెరుగుతుందని ఉపా ధ్యాయులు, తల్లి దండ్రులుచెబుతూన్నరన్నా రు. మే 27న జిల్లా స్థాయి టాపర్స్‌ను సన్మానించనున్నారు. మొదటి ర్యాంకర్‌కు 50 వేలు నగదు, 2వస్థానంలో 30వేలు, 3వ ర్యాంకర్‌కు 10వేలు ప్రోత్సా హక నగదు ఇవ్వనున్నారు. మే 31న జరిగే కార్యక్రమంలో రాష్ట్రస్థాయి టాపర్లను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మో హన్‌రెడ్డి సత్కరించనున్నారు. మొదటి ర్యాంకుకు రూ.లక్ష, రెండవ ర్యాంకర్‌కు 70వేలు నగదు, 3వ ర్యాంకర్‌కు 50వేల నగదు ఇవ్వనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మంత్రులు, ఎమ్మెల్యేలు, కలెక్టర్లు, ప్రభుత్వ అధికారులు పాల్గొంటారన్నారు.

## డబ్ల్యూఎఫ్ఐ అధ్యక్షులు బిజెపి ఎంపి బ్రిజ్ భూషణ్‌ను తక్షణం అరెస్టు చేయాలి
### - సిఐటియు, ఐద్వా, రైతు సంఘం, ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ, వ్యవసాయ కార్మిక సంఘాలు డిమాండ్

అనంతపురం అర్బన్, మే 18 ప్రభాతవార్త

మహిళా రెజ్లర్లపై లైంగిక వేదింపులకు పాల్పడిన రెజ్లర్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా అధ్య క్షుడు, బిజెపి పార్లమెంట్ సభ్యుడైన బ్రిడ్జ్ భూషణ్ సింగ్‌ను తక్షణం అరెస్టు చయాలని కోరుతూ గురువారం అనంతపు రం క్లాక్ టవర్ నుంచి రఘువీరా టవర్స్ మీదుగా సప్తగిరి సర్కిల్ వరకు కాగడాల ప్రదర్శన సిఐటియు, ఐద్వా, ఎస్ఎఫ్ఐ, డివై ఎఫ్ఐ, రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీల ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘాల జిల్లాప్రధాన కార్యదర్శిలు ఎస్.నాగేంద్రకుమార్, డాక్టర్ ప్రసూనలు మాట్లాడుతూ.. గత 25 రోజులుగా లైంగిక వేదింపులకు వ్యతిరేకంగా ఢిల్లీ జంతర్‌మంతర్ వద్ద ఆందోళన నిర్వహిస్తున్న మహిళా రెజ్లర్లను తక్షణమే పిలిచి మాట్లాడి సమస్య పరిష్కరించాలని వారి డిమాం డ్లను పరిష్కరించాలన్నారు. 39 కేసుల్లో నింధితుడిగా ఉన్న బిజెపి ఎంపి, రెజ్లర్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షులు బ్రిడ్జ్ భూషణ్ సింగ్‌ను తక్షణం అన్ని అధికార, రాజకీయ పదవుల నుంచి తొలగించి, సుప్రీం కోర్టు లేదా హైకోర్టు న్యాయమూర్తితో సమగ్ర విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఆందోళన చేస్తున్న రెజ్లర్ల శిభిరం వద్ద విద్యుత్, పంపిణీ, మంచి నీటి సరఫరాను పునరుద్ధరించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎం.నాగ మణి, రామాంజినమ్మ, నరసిం హారెడ్డి, కృష్ణమూర్తి, పరమేష్, వెంకటనారాయణ, ఏటిఎం నాగరాజ్, ఆవా జ్ ముస్కిన్, లక్ష్మినరసమ్మ, ఎరిస్వామి, మంత్రి వరలక్ష్మి, తిరుమలేష్, శ్రీనివాసులు, బాలకృష్ణ, ఆదినారాయణ, ఆజాం, శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.




ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

## దాడుల ఆపకపోతే తగిన మూల్యం
### - ఇక భయపడం తిరగబడుతాం
### - జేపీసీ ర్రాష అధ్యక్షులు సాకే హరి

పామిడి మే 18 ప్రభాతవార్త

రాష్ట్రంలో ఏ ప్రభుత్వం వచ్చినా ఎస్సీ,ఎస్టీలకు రక్షణ కరువైందని, ఇకనైనా పెత్తందారులు దాడులు ఆపకపోతే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని ఎస్సీ,ఎస్టీ రాష్ట్ర అధ్యక్షులు సాకే హరి హెచ్చరించారు. ఎస్సీ,ఎస్టీలపై జరుగుతున్న దాడులు,దౌర్జన్యాలను నిరసిస్తూ ఎస్సీ,ఎస్టీ సంఘాల జేపీసీ రాష్ట్ర అధ్యక్షులు సాకే హరి ఆధ్వర్యంలో గురువారం భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విగ్రహం ముందు ధర్నా నిర్వహించారు. ప్రభుత్వాలు మారుతున్నప్పటికి బడుగు బలహీన బ్రతుకల్లో మార్పు రాలేదని వాపోయారు. భారత రాజ్యాం గ చట్టాలను సక్రమంగా అమలు చేయలేని పాలకులు ఎస్సీ,ఎస్టీలపై దాడుల కు పాల్పడుతున్న వారికి వత్తాసు పలుకుతూ ప్రజాస్వామ్య వ్యవస్థను మంటగలుపుతున్నారని విమర్శించారు. చట్టం దృష్టిలో అందురూ సమానమే అంటూ పోలీసు ఉన్నతాధికారులు ప్రచారమాధ్యంలో ఊకదంపుడు ఉపన్యాసాలు ఇస్తున్నారే తప్ప ఆచరణలో చూపటం లేదని,మాపై దాడులు దౌజన్యాలు జరుగుతున్నాయి.మాకు రక్షణ కల్పించి అందుకు కారణమైన వారిపై కేసులు నమోదు చేయాలని పోలీసుస్టేషన్‌ను ఆశ్రయిస్తున్న ఎస్సీ, ఎస్టీలపై కౌంటరు కేసులు నమోదు అవుతుండటం నిదర్శనం అన్నారు. రాజకీయ పార్టీలు,పాలకులు సైతం బడుగు బలహీన వర్గాలన ఎస్సీ,ఎస్టీలను ఓటుబ్యాంక్‌గా ఉపయోగించుకుం టూ,ఆయా వర్గాల అభ్యున్నతిని గాలికొదిలి అణచివేతకు గురిచేస్తున్నారని ధ్వజమెత్తారు.జిల్లాలోని వివిధ పోలీసుస్టేషన్‌లో ఎస్సీ, ఎస్టీలపై జరిగిన దాడులకు సంబందించిన ఎన్ని కేసులు నమోదు చేశారు. అందుకు బాధ్యలైన వారిలో ఎంతమందిని అరెస్టుచేశారు ,ఎంతమందికి శిక్షలు పడేటట్లు చేశారో పోలీసు ఉన్నతాధికారులు వెల్లడిం చాలని డిమాండ్‌చేశారు.ఇంకెంత కాలం బానిస బ్రతుకులని,భవిష్య త్‌లో దాడులకు పాల్పడే వారిపై తిరగబడుతాం,తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు.అంతకు ముందు జేసీప రాష్ట్ర అధ్యక్షులు సాకే హరి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో బిఎస్పీ, ఎమ్మార్పీఎస్,ఎస్సీ,ఎస్టీ సంఘాల జేపీసీ నాయకులు పాల్గొన్నారు.



ధర్నా చేస్తున్న ఎస్సీ,ఎస్టీ సంఘాల జేపీసీ ర్రాష అధ్యక్షులు సాకే హరి

## రవాణారంగంపై సీఎం జగన్ ఉక్కుపాదం
### - ఎపిలో మాత్రమే వేలల్లో గ్రీన్ ట్యాక్స్
### - సిపిఐ జిల్లాకార్యదర్శి జాఫర్

అనంతపురం, మే 18 ప్రభాతవార్త బ్యూరో

లారీలపై త్రైమాసిక పన్నును పెంచి రవాణా రంగంపై ఎపి ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతోందని సిపిఐ జిల్లాకార్యదర్శి జాఫర్ మండి పడ్డారు. ఈ మేరకు గురువారం ఆయన మీడియాతో మాట్లాడారు. లారీలపై ఎపి ప్రభుత్వం పెంచిన త్రైమాసిక పన్నును ఉపసంహరించాలని డిమాండ్ చేశారు. ఈ విషయంపై లారీల యజమానులు సమ్మెకు దిగేందుకు సిద్దమవుతున్నారని ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేశారని స్పష్టం చేశారు. తమిళనాడులో 2 వందలు, కర్ణాటకలో 5 వందల రూపాయలు గ్రీన్ ట్యాక్స్ వసూలు చేస్తున్నారని అయితే ఏపిలో సీఎం జగన్ రూ.20వేలు వసూలు చేస్తూ రవాణా వ్యవస్థను నాశనం చేస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది చాలదన్నట్లుగా దేశంలోని ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా డీజిల్‌పై 5 రూపాయలు అదనంగా వసూలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. రాష్ట్ర ప్రభుత్వం రవాణా రంగాన్ని బడాబడా కంపెనీల గుత్తాధిపత్యంలో ఉంచేందుకు కుట్ర చేస్తోందని విరుచుకు పడ్డారు. త్రైమాసిక పన్నును పెంచుతూ జగన్‌ప్రభుత్వం జారీ చేసిన జీవోను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఎపిలో వాహనాలు రిజిస్ట్రేషణ్ చేయించడమే దౌర్భాగ్యమంటూ లారీ యజమానులు భావిస్తున్నారని విచారం వ్యక్తం చేశారు. నిత్యావసర వస్తువుల్లో భాగంగా ఏపిలో ఆయిల్ ధఱలు పెరగడంతో లారీ యజమానులు పక్క రాష్ట్రాల్లో కొనుగోలు చేస్తున్నారని వెంటనే ఆయిల్‌తోపాటు డీజిల్, పెట్రోల్ ధఱలు తగ్గించాలని డిమాండ్ చేశారు. ఓవైపు కేంద్రం వాహనాలకు రోడ్డు ఖర్చులు తగ్గించాలని చెబుతుంటే రాష్ట్రం టోల్‌చార్జీలు వేస్తూ నడ్డి విరుస్తోందని ఏకరువు పెట్టారు. రవాణా రంగం పట్ల నిరంకుశంగా వ్యవహరిస్తున్న ఏపి ప్రభుత్వ వైఖరికి నిరసనగా లారీ యజమానులు చేపట్టబోయే కార్యక్రమాలకు సీపీఐ సంపూర్ణ మద్దతునిస్తుందని తెలిపారు.



మాట్లాడుతున్న సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్

## జిల్లా గ్రంథాలయంలో 11వ రోజు కార్యక్రమాలు

అనంతపురం న్యూటౌన్, మే 18 ప్రభాతవార్త

జిల్లా గ్రంథాలయ సంస్థ, అనంతపురం అధ్యక్ష, కార్యదర్శిలు వారి అధ్యతన పని చేయుచున్న శాఖా గ్రంథాలయాలు, జిల్లా కేంద్ర గ్రంథాలయం అనంతపురంలో ఈరోజు ఉచిత వేసవి శిఽణ శిభిరము 11వ రోజు కార్యక్రమాలు 8:00 నుంచి 8:30 యోగ 8:30 నుంచి 9:00 గ్రాయింగ్ 9 నుంచి 10:00 కథలు చెప్పడం 10 నుంచి 10:10 విరామం 10:10 నుంచి 11:00 మ్యాథ్స్ 11:00 నుంచి 12:00 పేపర్ క్రాఫ్ట్స్ చెప్పడం జరిగింది. గురువారం 75 మంది విద్యార్థులు హాజరయ్యారు. సంస్థ అధ్యక్షులు ఎల్ఎం ఉమామోహన్‌రెడ్డి, గ్రంథాలయ సంస్థ మాజీ అధ్యక్షులు ఎల్ఎం మోహన్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ రోజు సమ్మర్ క్యాంపులో రిసోస్‌పర్సన్‌గా ఎం.వెంకటేశప్ప, కదిరప్ప, హేమలత, ఉపగ్రంథాలయ అధికారి సిబ్బంది వి.సుబ్బరత్నమ్మ, ఇంతియాజ్, కావేరి, హేమామలిని, ఉజ్జినేశ్వరి, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.



11వ రోజు కార్యక్రమాలు నిర్వహిస్తున్న దృశ్యం

## పరీక్షా కేంద్రాల్లో సిబ్బంది సెల్‌ఫోన్లు వాడరాదు

**మొదటిపేజీ తరువాయి...** కేంద్రాల్లోని సిబ్బందితో సహా ఎవరికి సెల్‌ఫోన్లు అనుమతి వుండకూడదన్నారు. ప్రతి కేంద్రం వద్ద విద్యార్థులను చెక్ చేసేందుకు ప్రత్యేక సిబ్బందిని నియమించాలన్నారు. విద్యార్థుల సంఖ్యకు తగ్గట్టుగా సిబ్బంది వుండాలని, చెకింగ్ వద్దే సమయం వృధా అవ్వకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రతి కే ంద్రం వద్ద అత్యవసర వైద్యానికి సిబ్బందిని నియమించాలని ఫస్ట్ ఎయిడ్ కిట్లు, మాస్కులు లేని వారికి అందచేసేందుకు మాస్కులు అందుబాటులో వుంచాలని వైద్యశాఖ అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాల వద్ద జెరాక్స్ సెంటర్లు మూసివేయాలని లేబర్ శాఖను ఆదేశించారు. అలాగే పరీక్షా కేంద్రం వద్ద 144 సెక్షన్ అమల య్యేలా రెవెన్యూ శాఖ చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్య క్రమంలో ఇంటర్మీడియట్ బోర్డు ఆర్ఐఓ సురేష్‌బాబు, డివిఇఓ వెంకట రమణనాయక్, ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ ఎఓ వెంకట్రావు, డిఆర్ఓ, డిఇఓ, ఏపిఎస్‌పిడిసిఎల్, ఏపిఎస్ఆర్‌టిసి, డిఎంహెచ్ఓ, అడిషనల్ ఎస్‌పి హనుమంతు, లేబర్, పోస్టల్, పౌరసంబంధాలశాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## జగనన్నకు చెబుదాంపై ప్రత్యేక దృష్టి సారించండి

**మొదటిపేజీ తరువాయి...** చేయాలని, అలాగే మిగిలిన వాటిని త్వరితగిన అందిన వాటిని అందినట్లుగా పూర్తి చేయాలన్నారు. సిసిఎల్ఎ కార్యాలయం నుండి నిర్దేశించిన గడువులోపు పూర్తి చేసేలా ప్రణాళికా బద్ధంగా అధికారలు పని చేయాలన్నారు. అలాగే వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో వైఎస్ఆర్ యంత్రసేవ పథకం ద్వారా కస్టమర్ హైరింగ్ గ్రూపులకు మెషినరీ సబ్సిడీపై అందించి ఆర్‌బికె స్థాయిలో అందుబాటులో ఉంచి తక్కువ అద్దెతో వినియోగించు కార్యక్రమం జిల్లాలో మంచిగా జరుగుతోందని, జగనన్న పాల వెల్లువ క్రింద రిజిస్టర్ అయిన రైతులకు ప్రాధాన్యతతో చేయూత పథకం క్రింద పాడి పశువులు మంజూరు కొరకు చర్యలు తీసుకోవాలని గ్రౌండింగ్‌పై సమీక్షించుకొని చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ పిడి చంద్రమౌళి, జిల్లా వ్యవసాయాధికారి సుబ్బారావు, సిరికల్చర్ జెడి పద్మమ్మ, హార్టికల్చర్ అధికారి చంద్రశేఖర్, డిఆర్‌డిఎ పిడి నరసయ్య, డ్వామా పిడి రామాంజినేయులు, సంబంధిత శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

**ఎన్నికల కమీషనర్ ఆదేశాలు ఖచ్చితంగా పాటించండి :** నియమోజకవర్గాల సహాయఎన్నికల అధికారులు, ఎన్నికల కమీషనర్ ఆదేశాలను ఖచ్చితంగా పాటించాలని శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు ఆదేశించారు. గురువారం విజయవాడ నుండి పెండింగ్‌లో ఉన్న ఫారమ్, 6,7,8 క్లైములు, కొత్తరివైజ్డ్ వర్షన్, వివిధ అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్లతో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్‌కుమార్ మీనా నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ నందు పుట్టపర్తి కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు, పెనుకొండ సబ్ కలెక్టర్ కార్తీక్, డిఆర్ఓ కొండయ్య తదితరుల పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర చీఫ్ ఎలక్ట్రొరల్ అధికారి ముఖేష్‌కుమార్ మీనా మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న ఫామ్ 6,7,8 క్లైములు త్వరగా పూర్తి చేయాలని, కొత్తగా రీవైజ్డ్ వర్షన్ ఈఆర్ఓ.నెట్ 2.0కు సంబంధించి ఎలాంటి అనుమానాలు ఉన్న తెలియజేయాలన్నారు. జిల్లా కలెక్టర్ అరుణ్‌బాబు మాట్లాడుతూ, కొత్తవర్షన్‌లో డేటా ఎంట్రీ పూర్తయ్యాకెపిక్ నెంబర్లు డిస్ప్లే కావడం లేదని, ఫామ్-7లో పోలింగ్ స్టేషన్ వివరాలు డిస్ప్లే కావడం లేదని, నోటీస్ నెంబర్లు 13, 14 జనరేట్ కావడం లేదని తెలియజేశారు. అనంతరం అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ, క్లైం పెండింగ్ ఫారమ్ 6,7,8 ఎన్నికల కమీషన్ నిబంధనలు పాటించి సమగ్ర విచారణ జరిపి క్లైమ్స్‌లో పరిష్కరించాలని తెలిపారు. బిఎల్ఓలు గతంలో ప్రొఫార్మా తప్పులు లేకుండా నమోదు ప్రక్రియ చేపట్టాలని, తమశీల్దార్‌లు సంబంధిత బిఎల్ఓలకు, రెవెన్యూ సిబ్బందికి తెలియజేయవలసిన బాధ్యత మీపై ఉందని ఆర్‌డిఓలను ఆదేశించారు.

బిఎల్ఓలు రిజిస్టర్ల నిర్వహణ, సమగ్రంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్లు మధులత, భావాని శంకర్, పుట్టపర్తి, ధర్మవరం, కదిరి, మడకశిర నియోజకవర్గాల సహా ఎన్నికల అధికారులు భాగ్యరేఖ, తిప్పేనాయక్, రాఘవేంద్ర, చిన్నయ్య, ఆనంద్,మైనుద్దీన్, సంబంధిత ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పేదల సొంతింటికలను సాకారంచేస్తున్న ఘనత ముఖ్యమంత్రి జగన్‌దే

## - 15 ఏళ్లు నిరీక్షించిన లబ్దిదారులకు ఇంటి పట్టాలు అ ందించాం ప్రజలకు మేలు చేస్తున్న ప్రభుత్వంపై విమర్శలా..

అనంతపురం సిటీ, మే 18 ప్రభాతవార్త

.పేదలందరీ సొంతింటి కలను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సాకారం చేస్తున్నారని, అందులో భాగంగానే నూతనంగా రాష్ట్రంలో 30 లక్షలకుపైగా ఇంటి స్థలాలను ఇవ్వడమే కాకుండా ఇళ్ల నిర్మాణాలు చేపడుతు న్నారని, అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. అర్బన్ నియోజకవర్గ పరిధిలోని శ్రీశ్రీ నగర్‌లో 15 ఏళ్లుగా ఇల్లునిర్మి ంచుకున్న ఇంటి స్థలాల కోసం నిరీక్షిస్తున్న పేదలకు అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరా మిరెడ్డి చేతులుమీదుగా గురువారం ఇంటి పట్టాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకరటామిరెడ్డితోపాటు నగర మేయర్ వసీంతోపాటు, డిప్యూటీ మేయర్లు వాసంతి సాహిత్య, కొగటం విజయభాస్కర్‌రెడ్డి, సిపిఎం జిల్లాకార్య దర్శి రాంభూపాల్ తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా అర్బన్ ఎ మ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. గత ఎన్నికల సమయంలో శ్రీశ్రీనగ ర్‌కు తాము వెళ్లినప్పుడు ఎన్నో ఏళ్లుగా తాము ఇల్లునిర్మించుకుని ఇక్కడే ఉంటున్నా తమకు డోర్ నెంబర్లుకూడా రావడం లేదని, ఇంటిపట్టాలు ఇవ్వా లని తమ దృష్టకి తీసుకొచ్చారన్నారు. అధికారంలోకి రాగానే సమస్యనుపరిష్కరిస్తామని నాడు వారికి భరోసా కల్పించిన ఎందరో పాలకులు ఓట్ల కోసం ఇదే మాటలు చెప్పారని, ఎవరూ చేయలేదని, తాము ఇచ్చిన మాటను వారు విశ్వసించ లేదన్నారు. అయితే ఇచ్చిన మాటమ ఏరకు అధికారంలోకి రాగానే వారికి డోర్ నెంబర్లు కేటాయించడమే కాకుండా మౌలిక వసతులను కాలనీలో ఏర్పాటు చేశామన్నారు. అదే విధంగా అనేక అడ్డంకులను అధిగ మించి 273 మందికి నేడు ఇంటి పట్టాలు ఇవ్వడం జరిగిం దన్నారు.



లబ్దిదారులకు ఇంటిపట్టాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే అనంత

ముఖ్యమంత్రి పేదల ందరికీ ఇల్లు ఇవ్వాలన్న ఆకాం క్షకు అనుగుణంగా అర్బన్ నియో జకవర్గంలో 25వేలకు పైగా ఇంటి స్థలాలను పేదలకు ఇవ్వడం జరిగిందన్నారు. అంతేకాకుండా ఎన్నో ఏళ్లుగా కమ్యుని స్టులు ఆధ్వర్య ంలో ఏర్పాటు చేసుకు న్నకాలనీ ల్లోని లబ్దిదారులకు దాదాపు 300 మందికిపైగా తాము అధికారంలోకి రాగానే వారికి ఇంటిపట్టాలను అందించి వారి ఆకాం క్షలను నెరవేర్చా మన్నారు. పేదలకు మేలు చేస్తుంటే ఓర్వలేని ప్రతిపక్షాలు ప్రభుత్వం పై విమర్శలు చేస్తున్నారన్నారు. ఎవరెన్ని విమర్శలు చేసినా ప్రజలకు మేలు చేకూర్చాలన్నదే ముఖ్యమంత్రి ఆకాంక్ష అన్నారు. సిపిఎం జి ల్లా కార్యదర్శి రాంభూపాల్ మాట్లాడుతూ. .అనంతపురం ఎమ్మెల్యే అనంత వెంకట రామిరెడ్డి చిత్తశుద్ధిపై చేసిన కృషిపై 15 ఏ ళ్ల తర్వాత శ్రీశ్రీ నగర్ వాసులకు ఇంటిపట్టాలు లభించాయన్నారు. అంతేకా కుండా మౌలిక సదు పాయలను కూడా కల్పించారని గుర్తు చేశారు. అధికారంలో ఉన్న నేతలు తప్పించుకు నేందుకు అవకాశం ఉన్నా అందుకు భిన్నంగా అర్బన్ ఎమ్మెల్యే చిత్తశుద్ధితో పేదలకు ఇంటి పట్టాలు అందించినందుకు తమ పార్టీ తరుపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. కార్యక్రమంలో పలువురుకార్పోరేటర్లు, వైసీపీ నేత లు పాల్గొన్నారు.

# కరువు నేల అనంతలో పుట్టినా.. ఢిల్లీకే రాజయ్యారు

**మొదటిపేజి తరువాయి...** సంజీవరెడ్డికి తరిమెల సుబ్బారెడ్డి పెద్ద దిక్కుగా నిలిచారు. 1936 నుంచి దాదాపు 10 ఏళ్లపాటు నీలం సంజీవరెడ్డి ఆంధ్ర కాంగ్రెస్ పార్టీకి కార్యదర్శిగా పని చేశారు. ఈ సమయంలో ఎంతో రాజకీయ అనుభవాన్ని, రాజనీతిని, జాతీయ భావాలను అలవర్చుకున్నారు. పెద్ద పెద్ద విశ్వవిద్యాలయాలకు వెళ్లి చదవకపోయినప్పటికీ స్వాతంత్ర్య ఉద్యమంలో ఎందరో నాయకులతో కలిసి పని చేసి వారి నుంచి నియమ నిబద్ధతను, అంకిత భావాన్ని, క్రమశిక్షనను అలవర్చుకుని రాజకీయంగా పరిణితి చెందారని చెప్పవచ్చు.

1946 సంవత్సరంలో జరిగిన ఎన్నికల్లో అనంతపురం నుంచి పోటీ చేసి ఉమ్మడి రాష్ట్రమైన మద్రాసు శాసనసభకు నీలం ఎన్నికయ్యారు. 1947 సంవత్సరంలో కాంగ్రెస్ శాసనసభ పార్టీకి కార్యదర్శిగా ఎన్నికయ్యారు. అదే సంవత్సరం రాజ్యాంగ పరిషత్ సభ్యునిగా కూడా ఎన్నికయ్యారు. 1949 సంవత్సరంలో కుమార స్వామి మంత్రి వర్గంలో మంత్రిగా పని చేశారు. 1951లో పట్టాభి ఆశీస్సులతో ఆంధ్ర కాంగ్రెస్ అధ్యక్షులు అయ్యారు. అదే సంవత్సరం అఖిల భారత కాంగ్రెస్ కార్యనిర్వాహక సభ్యునిగా నీలంను నియమించడం విశేషం. అక్కడి నుంచి నీలం సంజీవరెడ్డి రాజకీయ జీవితమే మారిపోయింది. ఆయన మాటే చట్టం. ప్రతి అడుగు చరిత్ర అయింది. 1951 సంవత్సరం నుంచి ఆంధ్ర రాజకీయాలు నీలం సంజీవరెడ్డి కనుసన్నల్లో జరిగాయని చెబుతుంటారు. ప్రకాశం పంతులు, ఎన్జీ రంగ లాంటి ఉద్దండులు కాంగ్రెస్ పార్టీ నుంచి వైదొలగడం, పట్టాబి సీతారామయ్య మద్రాస్ గవర్నర్ కావడంతో అప్పట్లో కాంగ్రెస్ పార్టీలో సంజీవరెడ్డి అధికారాన్ని ఆధిపత్యాన్ని ఎవరు ప్రశ్నించలేక పోయారు. 1952 సంవత్సరం ఎన్నికల్లో అనంతపురం నుంచి పోటీ చేసి ఓడిపోయారు. అయితే నీలం సంజీవరెడ్డి ప్రాముఖ్యతను గుర్తించి 1952లోనే రాజ్య సభకు ఎన్నికయ్యారు. ఇదిలా ఉండగా ప్రత్యేక ఆంధ్రరాష్ట్ర ఉద్యమం 1953 సంవత్సరంలో ప్రారంభమైనప్పటికీ ఉద్యమం చాలా ఏళ్ల వరకు ముందుకు పోలేదు. శ్రీ పొట్టి శ్రీరాములు అహింసా పద్దతిలో నిరాహార దీక్ష చేసి 1952 సంవత్సరం డిసెంబర్ 15వ తేదిన తుది శ్వాస వదిలారు. దీంతో తెలుగు ప్రజలు రెచ్చిపోవడంతో అప్పటి ప్రధానిగా జవహర్‌లాల్ నెహ్రూ ప్రత్యేక ఆంధ్రరాష్ట్ర అవతరణకు అంగీకరించారు. ఆంధ్ర రాష్ట్రం ఏర్పడే నాటికి సంజీవరెడ్డి కాంగ్రెస్ అధ్యక్షునిగా ఉన్నారు. 1937 నాటి శ్రీభాగ్ ఒడంబడిక ప్రకారం రాయలసీమకు రాజధానిని, ఉపముఖ్యమంత్రి పదవిని సాధించుకుని ముఖ్యమంత్రి పదవిని, హైకోర్టును సర్కారు ప్రాంతానికి వదిలేశారు. ఆంధ్ర తొలి ముఖ్యమంత్రిగా నీలం ప్రకాశం పంతులు పని చేసినప్పటికీ అప్పట్లో ఆయన వయోవృద్దుడు కావడంతో, నీలం సంజీవరెడ్డి ప్రభావమే ఎక్కువగా పని చేసేది. నీలం సంజీవరెడ్డి శ్రీకాళహస్తి నుంచి శాసనసభకు ఎన్నికై ఉప ముఖ్యమంత్రిగా పని చేసి కర్నూలును రాజధాని చేయడంలో, ఆంధ్ర సరిహద్దు నిర్ణయించడంలో కీలకంగా పనిచేశారు. అప్పట్లో కర్నూలు ఆంధ్ర రాజధాని అయిందంటే సంజీవరెడ్డి కృషి అని చెప్పవచ్చు. నాగార్జున సాగర్ రూపకల్పనలోనూ, తిరుపతిలోని శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం ఏర్పాటులో సంజీవరెడ్డి కృషి ఎంతో ఉంది. కాగా 1955 సంవతసం్ర మధ్యంతర ఎ న్నికల తర్వాత బెజవాడ గోపాల్‌రెడ్డి మంత్రి వర్గంలో ఉప ముఖ్యమంత్రిగానే నీలం మిగిలిపోయారు. అప్పట్లో నాయకుల కృషి ఫలితంగా పెద్ద మనుషుల ఒప్పందం తరువాత 1956లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి నీలం సంజీవరెడ్డి మొదటి ముఖ్యమంత్రిగా ఎన్నికై 1959 ఆయన రాష్ట్రాన్ని పరిపాలించారు. నీలం సంజీవరెడ్డి వ్యవసాయ కుటుంబం నుంచి వచ్చినందున వ్యవసాయానికి నీటి పారుదల రంగానికి అధిక ప్రాధాన్యత ఇచ్చారు. నాగార్జున సాగర్, శ్రీశైలం ప్రాజెక్టు, శ్రీరామ్‌సాగర్, వంశధార ప్రాజెక్టు నిర్మాణాలు నీలం పోరాటాల ఫలితమేనని నిపుణులు చెబుతుంటారు. రాయలసీమకు తుంగభద్ర జలాశయం నుంచి హెచ్‌ఎల్‌సి కెనాల్ ద్వారా సాగునీటిని అందించేందుకు నీలం సంజీవరెడ్డి కృషి దూరదృష్టి అని చెబుతుంటారు. 1959లో స్థానిక ఎన్నికలు జరిపించి మూడంచెల పద్ధతిని ప్రవేశ పెట్టారు. అధికారాలు స్థానిక సంస్థలకు బదలాయించి స్థానిక నాయకత్వం ఎదిగేందుకు ఎంతో కృషి చేశారు. ఇది ఇతర రాష్ట్రాలకు మార్గదర్శకత్వమైంది.

1960 నుంచి 1962 వరకు జవహర్‌లాల్ నెహ్రూ కోరిక మేరకు అఖిల భారత కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవిని చేపట్టారు. కాంగ్రెస్ పార్టీని నెహ్రూ ఆలోచనలప్రకారం నడిపించి నెహ్రూ అభిమానాన్ని చూరగొన్నారు. 1962 నుంచి 1964 వరకు రెండోసారి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి పదవి చేపట్టారు. ఆ సమయంలో బస్సుల జాతీయకరణను సుప్రీం కోర్టు తప్పు పట్టడంతో నైతిక విలువలకు, గౌరవం ప్రాముఖ్యత ఇచ్చి ముఖ్యమంత్రి పదవికే రాజీనామా చేశారు. ఈ విధంగా సంజీవరెడ్డి ఉన్నతమైన విలువలు, నైతిక విలువలకు కట్టుబడే వ్యక్తిగా నేటికీ దేశ చరిత్రలో నిలిచిపోయారు. 1964లో రాజ్య సభకు ఎన్నికై లాల్‌బహదూర్‌శాస్త్రి, ఇందిరాగాంధీ మంత్రి వర్గంలో క్యాబినెట్ మంత్రిగా పని చేశారు. 1967లో హిందూపురం నుంచి లోక్ సభకు ఎన్నికై స్పీకర్‌గా 1969 వరకు పని చేశారు. స్పీకర్ పదవికి ఎంతో గుర్తింపు, హోదాను విలువలు తెచ్చాడు. స్పీకర్ అం టే ఏ విధంగా ఉండాలో నీలం చేసి చూపించారు. 1969లో రాష్ట్ర పతి పదవికి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయారు. ఈ సంఘటనతో సంజీవరెడ్డి దిగ్భ్రాంతికి గురయ్యారు. మళ్లీ 1971లో అనంతపురం నుంచి లోక్ సభకు పోటీ చేసి ఓడిపోయారు. 1971 నుంచి 1977 వరకు తన స్వగ్రామమైన ఇల్లూరులో ఉంటూ సాధారణ జీవితం గడిపారు. 1977లో జరిగిన లోక్ సభ ఎన్నికల్లో ఉమ్మడి కర్నూలు జిల్లా నంద్యాల నుంచి జనతాపార్టీ అభ్యర్థిగా పోటీ చేసి లోక్ సభకు ఎన్నికయ్యారు. కొద్ది కాలం రెండోసారి లోక్ సభ స్పీకర్‌గా పని చేశారు. 1977 సంవత్సరం జులైలో దేశంలో అత్యున్నతపదవి అయిన రాష్ట్రపతి పదవికి ఎన్నికయ్యారు. 1977 నుంచి 82 వరకు రాష్ట్రపతిగా ఎంతో బాధ్యతతో హుందాగా ఉన్నతంగా పని చేసి మంచి పేరు తెచ్చుకు న్నారు. 1980లో మధ్యంతర ఎన్నికలు నిర్వహించి రాజకీయ సంక్షోభాన్ని నివారించారు. 1996 సంవత్సరం జూన్ 1వ తేదిన అనారోగ్యంతో బాధపడుతూ బెంగుళూరులో చనిపోయారు. ఈ విధంగా ఏ పదవి చేపట్టినా ఆ పదవికి వన్నెతెచ్చే మహామనిషిగా సంజీవరెడ్డికి పేరొచ్చింది. సంజీవరెడ్డి రాజకీయ జీవితం భావి తరాలకు ఎంతో ఆదర్శమైంది.. మార్గ దర్శకమైంది. ఆహోరాత్రులు రాష్ట్రం కోసం.. దేశం కోసం.. సమాజం కోసం.. పట్టుదలతో పని చేసి చరిత్ర సృష్టించిన నీలం సంజీవరెడ్డి నేటి యువతి, యువకులకు మార్గదర్శకులు అవుతారని ఆశిద్దాం.

# అభివృద్ధి, సంక్షేమానికి చిరునామా ముఖ్యమంత్రి జగన్

## - గడపగడపలో ఎమ్మెల్యే సిద్దారెడ్డి

కదిరి, మే 18 ప్రభాతవార్త

అభివృద్ధి, సంక్షేమానికి చిరునామా రాష్ట్రముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అని కదిరి ఎమ్మెల్యే డా.పివి.సిద్దారెడ్డి పేర్కొన్నారు. గురువారం కదిరి రూర ల్ మండలంలోని కదిరి బ్రాహ్మణపల్లి, కుమ్మరవాండ్లపల్లి, చెర్లోపల్లి, ధీర చిన్నయ్యగారి పల్లిలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు గ్రామ ప్రజలు పూలవర్షంకురి పిస్తూ మంగళ హారతులతో స్వాగతం పలికారు. అనంతరం ఎ మ్మెల్యే వీధుల్లో తిరిగి ప్రతి గడపను సందర్శించి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాల గురించి వివరించారు. గ్రామం లోని సమస్యలను తెలుసుకుని పరిష్కారమయ్యే సమస్యలను అక్కడికక్కడే అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రజా సమస్యల పరిష్కారానికి గడపగడపకు మన ప్రభుత్వం చక్కటి వేదిక అయిందన్నారు. కులమతాలు, వర్గం, పార్టీలకు సంబంధం లేకుండా అర్హతే ప్రామాణికంగా ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందజే స్తున్నామన్నారు. గ్రామ, వార్డు వాలెంటీర్ల ద్వారా 4 లక్షలమందికి ఉపాధి అవకాశాలు కల్పించిన ఘతన ముఖ్యమంత్రిది అన్నారు. సంక్షేమ, అభివృద్ధి పథకాలు ప్రజల దరి చేర్చడంలో వాలెంటీర్లు కీలక పాత్ర పోషించి అభివృద్ధికి సహకరిస్తున్నారన్నారు. అభివృద్ధిని చూసి ప్రతిపక్ష పార్టీలు బురదజల్లే ప్రయ త్నాలు మానుకోవాలని ఆయన హితవు పలికారు. రానున్న 2024 ఎన్నికల్లో మరోసారి ప్రతిపక్ష పార్టీకి గుణపాఠం చెప్పాలని ఆయన పిలుపుని చ్చారు.



సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే

కార్యక్రమంలో మాజీ వైసీపీ సమన్వయ కర్త ఇ స్మాయిల్, ఎంపిపి అమర్‌నాథ్‌రెడ్డి, జడ్పి టిసి రాధభాయి, వివిధ పంచా యితీల సర్పంచులు, మాజీ ప్రజా ప్రతినిధులు, పార్టీ కన్వీనర్లు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

**వైఎస్ఆర్ యంత్రసేవా ట్రాక్టర్లు ప్రారంభించిన ఎమ్మెల్యే**

: కదిరి రూరల్ మంలంలోని కదిరి బ్రాహ్మణపల్లి రైతు భరోసా కేంద్రం పరిధిలో కష్టం ఐరింగ్ సెంటర్‌నకు వైఎస్ఆర్ యంత్ర సేవా పథకం కింద మంజూరైన ట్రాక్టర్, వివిధ రకాల పనిముట్లను కదిరి ఎమ్మెల్యే డా.పివి. సిద్దారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ముఖ్య మంత్రి జగన్‌మోహన్‌రెడ్డి రైతు భరోసా కేంద్రం పరిధిలో హైరింగ్ సెంటర్‌ను ఏర్పాటు చేసి ట్రాక్టర్, వ్యవసాయ పనిముట్లను అందుబాటులోకి తీసుకొచ్చా రన్నారు. రైతు భరోసా కేంద్రాల ద్వారా నాణ్యమైన విత్తనాలు సరఫరా చేయడంతోపాటు ఎరువులను సబ్సిడి ధరలకు అందుబాటులోకి తీసుకొచ్చా మన్నారు. కార్యక్రమంలో స్థానిక వైకాపా నాయకులు, వ్యవసాయ అధికారు లు పాల్గొన్నారు.

# నాపై బురదజల్లే విమర్శలు చేసేముందు ఆత్మపరిశీలన అవసరం ?

**మొదటిపేజి తరువాయి...** పార్టీ ప్రయోజనాలకు నిజాయితీ, నిబద్ధత, అంకిత భావంతో ఏరోజు పనిచేసారో ఎప్పుడెప్పుడు టిడిపి శ్రేణుల బాగోగులు పట్టించుకున్నారో సవినయంగా వివరించాలని తనతోపాటు నియోజకవర్గ వ్యాప్తంగా అందరూ ముక్తకంఠంతో అడుగుతున్నారని పల్లె తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఓడీచెరువు మండలానికి వస్తే ఒసీ, బీసీ అభ్యర్థులను కాదని ఎందరో నాయకులు ముందుకు వస్తే మైనార్టీ వర్గానికి ఎంపిపి పదవి కట్టబెట్టడం జరిగిందన్నారు. వారి అభ్యున్నతికి ఏ విదమైన చేయూతనిచ్చి సహాయ సహకారాలు అందించానో మండలంలో ఎవరిని ప్రశ్నించినా వీరు పురుగమనదిశగా ముందుకు పోవడానికి పల్లె చేసిన విశేష కృషిని వివరించకపోతే తాను ఎంతటి త్యాగానికైన సిద్ధమని సవాల్ విసిరారు. నియోజకవర్గంలో టిడిపిలోనే ఉంటూ వేరుకుంపటి పెట్టి తనపై అనవసరమైన విమర్శలు ఆరోపణలు చేస్తూ టిడిపి శ్రేణులను తప్పుదోవ పట్టించే విధంగా రాజకీయ చదరంగం ఆడడం మానుకోకపోతే వారికి పుట్టగతులు ఉండవన్నారు. రానున్న ఎన్నికల నేపథ్యంలో పుట్టపర్తిలో టిడిపి కా ్యడర్‌ను ఎంతో బలమైన, బలీయమైన శక్తిగా తయారు చేసుకునా ్ననన్నారు. ఉదయం లేచినప్పటి నుంచి పొద్దుగూకేంత వరకూ తనపై ఆరోపణలు విమర్శలు చేస్తే తాను తాటాకు చప్పుళ్లకు బయపడే ప్రసక్తే లేదన్నారు. తెలుగుదేశం పార్టీ శత్రుదర్భేధ్యమైన కంచుకోటగా ఉంటున్న సమయంలో పార్టీ ప్రతిష్టకు, పార్టీ సిద్ధాంతాలకు ఎవరైనా భంగం కలిగిస్తే ఎంతటివారినైనా తాను ఉపేక్షించనని స్పష్టం చేశారు. అరాచక శక్తులు, అసమ్మతి నేతలు కుహనా సంస్కారాన్ని వదలిపెట్టి పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేయాలని పల్లె పిలుపునిచ్చారు. మరీ ముఖ్యంగా నియోజవర్గంలో మహిళా మణులను అత్యంత శక్తివంతులుగా తయారు చేయడానికే తాను అహర్నిషలు వారి వెంటే నడుస్తూ వారికి రాజకీయ చైతన్యం కల్పించడానికి కృషి చేస్తున్నామన్న సంగతి తెలుకుంటే మంచిదన్నారు. అధికార పార్టీలో సైతం లేని మహిళా చైతన్యం టిడిపిలో తారాస్థాయిలోకి చేరుకోవడానికి అనునిత్యం ఎంత సంఘర్షణకు గురౌతున్నామో తనపై అభాండాలు వేసేవారికి ఎలా తెలుస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. తనపై అపారమైన నమ్మకం విశ్వాసంతోనే నారీ మణులు సమరశంఖం పూరించి తన వెంట నడుస్తూ తనకు చేయూతనందిస్తున్నారన్నారు, ఎంత సేపూ తనను టార్గెట్ చేస్తూ తమకు మరోపని ఏమీ లేదని పరోక్షంగా వారే బయట పడుతున్నారని అలా కాకుండా వీరు ఏమేరకు మహిళా సోదరీమణులను దరిచేర్చుకుని ఏ స్థాయిలో పార్టీ కార్యక్రమాలలో భాగస్వాములు చేశారో సవినయంగా అందరికి వివరించాలని పల్లె కోరారు. ఇకనైనా తనపై విమర్శలు, కుటిల రాజకీయ ఎత్తుగడలు మానుకుని రానున్న ఎన్నికల నేపథ్యంలో టడిపి బలోపేతానికి సమాయత్తం కావాలని ఈ సందర్భంగా పల్లె రఘునాథరెడ్డి పిలుపు నిచ్చారు.

# సిద్దేశ్వరం అలుగుతో సీమకు వెలుగు

## - బొజ్జా దశరథరామిరెడ్డి - రాయలసీమ సాగునీటి సాధన సమితి

అనంతపురం, మే 18 ప్రభాతవార్త బ్యూరో

సిద్దేశ్వరం అలుగు నిర్మాణంతో రాయలసీమ సాగునీటి ప్రాజె క్టులకు శాశ్వత నీటి పరిష్కారం లభిస్తుందని సీమ జలసమ స్యల సమాలోచనలో ముఖ్య అతిథిగా పాల్గొన్నరాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జా దశరథరామిరెడ్డి పేర్కొన్నారు. కృష్ణానది నుంచి వృథాగా సముద్రం పాలవుతున్న జలాలను ఎల్లవేళలా సీమ అవసరాల వినియోగానికి సిద్దేశ్వరం అలుగు అండగా నిలుస్తుందన్నారు. మే 31న సిద్దేశ్వరం జల జాగరణ దీక్ష ను జయప్రదం చేయాలని కోరారు. లిటిల్ ఫ్లవర్ పాఠశాలలో గురువారం వేమన అధ్యక్షతన, అభివృద్ధి కేంద్రం ఆధ్వర్యంలో డా. అప్పిరెడ్డి హరినాథరెడ్డి అధ్యక్షతన కొనసాగిన ఈ సమావేశం లో మాట్లాడుతూ.. కర్ణాటకలో అప్ఫ్ తుంగ ప్రాజెక్టు స్ఫూర్తితో తుంగభద్ర నదీ జలాలను పూర్తి స్థాయిలో కరువు ప్రాంతాల వినియోగానికి ప్రభుత్వం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ముందుకు రావాలని కోరారు. కర్నూలులో కృష్ణా బోరు ఏర్పాటు , హంద్రీనీవా ఆయ కట్టు సాగునీరు, చెరువుల అభివృద్ధి వక్త లు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మా నవత సంస్థ అమరనాథరెడ్డి, రాయ లసీమ విద్యావంతుల వేదిక రాజశేఖ ర్‌రెడ్డి, అభివృద్ధి వికేంద్రీకరణ సాధన సమితి కెవి.రమణ, అనంత హక్కుల పోరాట సమితి రాహుల్, రైతు సంఘం నాయకులు శ్రీనివాసరెడ్డి, బయపు ్రెడ్డి, నిరుద్యోగ పోరాట నాయకులు రామన్నకవులు షేక్ కంబదూరు నబీ రసూల్, రియాజ్ అహ్మద్, నాగశే షారెడ్డి, లోకన్న తదితరులు పాల్గొన్నారు.



సదస్సులో మాట్లాడుతున్న దశరథరామిరెడ్డి



పోస్టర్ విడుదల చేస్తున్న వివిధ సంఘాల నేతలు

# గంగమ్మ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మాలగుండ్ల



హోమం చేస్తున్న ఎమ్మెల్యే

గోరంట్ల,మే 18,ప్రభాతవార్త: మండల పరిధిలోని బూదిలి పం చాయితీ గోల్లపల్లి గ్రామ ప్రజల ఆధ్వర్యంలో నూతనంగా గంగమ్మ ఆలయలం నిర్మించిన ఆలయంలో గురువారం గంగమ్మ విగ్రహా ప్రతిష్ట కార్యక్రమం వారి వారి బంధుమిత్రులతో కలసి ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి గ్రామ ప్రజలు మరియు వైసీపీ నాయకుల ఆహ్వానంతో ముఖ్య అతిధులుగా ఎమ్మెల్యే మాలగుండ్ల శంకర నారాయణ హాజరయ్యారు.ఈ సందర్భంగా గ్రామ ప్రజలు స్థానిక వైసీపీ నాయకులు ఎమ్మెల్యేకు ఘనంగా స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర నారాయణ ఆ గ్రామ దేవత గంగమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించి, గంగమ్మ తల్లి ఆశీస్సులు తమకు రాష్ట్ర ప్రజలకు ఎల్లవేళలా ఉండాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ బూదిలి వేణుగో పాల్ రెడ్డి,సర్పంచ్ రామాంజనే యులు మరియు స్థానిక వైసీపీ నాయకులు, కార్యకర్తలు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అర్హులందరికి సంక్షేమ పథకాలు

## - ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

తాడిపత్రిరూరల్,

మే 18 ప్రభాతవార్త

అర్హులందరికి సంక్షేమ పథకాలు అందించడమే వైకాపా ప్రభుత్వ ధ్యేయ మని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి పేర్కొన్నారు. ప్రజా సంక్షేమయాత్ర పేరుతో ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి తాడిపత్రి మండలంలో చేపట్టిన మూడవ విడత ప్రజా సంక్షేమ యాత్ర గురువారం నాల్గవ రోజుకు చేరుకుంది. ఇందులో భాగంగా మండలంలోని పులిప్రొద్దుటూరు గ్రామం నుండి ప్రారంభమై చుక్కలూరు, వరదాయపల్లి గ్రామాల మీదుగా కావేటి సముద్రం గ్రామం వరకు కొనసాగింది. ఈ సందర్భంగా ఆయన గ్రామాల్లో పర్యటిస్తూ ప్రభుత్వం నుండి అందుతున్న సంక్షేమ పథకాలతో పాటు రాష్ట్ర ంలో జరుగుతున్న అభివృద్ధిని వివరించారు. అంతేకాకుండా వారి సమస్య లను అడిగి తెలుసుకున్నారు. సమస్యలన్నీ పరిష్కరిస్తామని వారికి ఎమ్మెల్యే హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆలూరు రామచంద్రారెడ్డి, తదితర వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



పాదయాత్రలో పాల్గొన్న ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

# మద్యం, నాటుసారా నియంత్రణకు చర్యలు

## జిల్లా ఎస్పీ కె.శ్రీనివాసరావు

అనంతపురం,

మే 18, ప్రభాతవార్త, ప్రతినిధి

ఇతర రాష్ట్రాల మద్యం, నాటు సారాల నియంత్రణకు పటిష్ట చర్యలు తీసుకో వాలని జిల్లా ఎస్పీ కె.శ్రీనివాసరావు ఆదేశించా రు. జిల్లాలోని సెబ్, ఎక్సైజ్ విభాగాల అధికారు లతో గురువారం పోలీసు కాన్ఫరెన్స్ హాలులో నెలవారి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ కేసుల ఛేదింపు పెరగాలన్నారు. ఇతర రాష్ట్రాల నుంచి లిక్కర్ అక్రమంగా జిల్లాలోకి ప్రవేశించకుండా సరిహద్దు స్టేషన్లలో గట్టి నిఘా పెంచాలన్నారు. నాటుసారా ప్రభావిత ప్రాంతాలలో కట్టడికి చర్యలు తీసుకోవాలన్నారు. ప్రత్యేక కార్యాచరణతో ముందుకెళ్లి నాటుసారా, ఇతర రాష్ట్రాల కట్టడికి కృషి చేయాలన్నారు. నమోదైన కేసుల్లో ఇంకా అరెస్టు కాని నిందితులను తప్పకుండా అరెస్టు చేయాలన్నారు. పోలీసు, సెబ్, ఎక్సైజ్ అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. ఈ సమావేశంలో ఎక్సైజ్ సూపరింటెండెంట్ కుమరేశ్వరన్, ఎపిఎస్బిసిఎల్ అనంతపురం డిపో మేనేజరు చరణ్, జిల్లాలోని సెబ్, ఎక్సైజ్ ఎస్ఐలు, సిఐలు, తదితరులు పాల్గొన్నారు.



జిల్లా ఎస్పీ కె.శ్రీనివాసరావు

# రైతులకు సేవలను చేరువ చేయండి

## అర్బన్ ఎ మ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి



ఎమ్మెల్యేను సత్కరిస్తున్న మార్కెట్‌యార్డు వైస్ చైర్మన్‌ఓబిరెడ్డి

అనంతపురం సిటీ, మే 18 ప్రభాతవార్త

మార్కెట్‌యార్డు ద్వారా రైతులకు సేవలను చేరువ చేయాలని మార్కెట్ యార్డు పాలక వర్గానికి అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి సూచిం చారు. అనంతపురంవ ూర్కెట్‌యార్డు కమిటీలు మరోమారు కొనసాగిం చినందుకు మార్కెట్‌యార్డు వైస్ చైర్మన్ ఓబిరెడ్డి, పలువురు డైరెక్టర్లు ఎమ్మెల్యేను కలిసి పుష్పగుచ్ఛం అందించి కృతజ్ఞతలు తెలియ జేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మార్కెట్‌యార్డు ద్వారా రైతులకు మార్కెటింగ్ సదుపాయాన్ని విస్తృతంగాకల్పించాలని, మార్కెట్ యార్డులో సౌకర్యాలను పెంపొందించాలని సూచించారు. ప్రభుత్వ ఆశయానికి అనుగు ణంగారైతులకు సేవలు అందించాలని సూచించారు. కార్యక్రమ ంలో మార్కె ట్‌యార్డు వైస్ చైర్మన్ తోపాటు డైరెక్టర్లు గోవిందు, నీరజ, శోభ, రాజు నాయక్, కార్పోరేటర్‌సంపంగిరామాంజినేయులు, వైసీపీ నేతలు దివాంజి, నాగేంద్ర, సాకే చిరంజీవి, చంద్రనాయక్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.























